


"ఏమేవ్! అబ్బాయి దగ్గర నుంచి ఉత్తరం వచ్చిందేవ్" అన్నాడు దశరథరామయ్య ఎయిర్ మెయిల్ కవరు చింపబోతూ.

ఆ మాట వినగానే వంటింట్లో కాఫీ కలుపుతున్న సుందరమ్మ మొహం ఆనందంతో చాటంత యింది.

తడిచేతుల్ని చీర చెంగుతో తుడుచుకుంటూ గబగబా ముందు గదిలోకి వచ్చి, "అలాగటండీ ...ఏం రాశాడూ మన శీను?" అంది.

"చదువుతాను, విను" అంటూ ఉత్తరం విప్పి గట్టిగా పైకి చదవసాగాడు దశరథరామయ్య.

న్యూయార్క్
2-5-85

పూజ్యులైన నాన్నగారికి,


మీ కుమారుడు శ్రీనివాసరావు నమస్కరించి వ్రాయునది. ఇక్కడ నేను, మీ కోడలు, పిల్లలు కులాసాగా ఉన్నాము. ఈమారు మీరు మాదగ్గరకు రావడానికి అవసరమైన ఎరేంజ్‌మెంట్లు చేస్తున్నాను. కుదరదంటే ఒప్పుకోను. తప్పకరావాలి. మీ రాకకోసం మేమంతా ఎదురు చూస్తున్నాము. వీసా విషయం నా స్నేహితుడు శ్రీధర్ చూస్తాడు. ఢిల్లీ వచ్చి అతనే మిమ్మల్ని ప్లేను ఎక్కిస్తాడు. టికెట్లు కూడా అతనే కొంటాడు. అందుకు అవసరమైన డబ్బు అతనికి నేను పంపాను. రాజేష్, సుధ మీరు వస్తారని సంబరపడుతున్నారు. వచ్చేటప్పుడు నా కోసం గోంగూర పచ్చడి, ఆవకాయ తేవడం మర చిపోవద్దని అమ్మతో చెప్పండి. అమ్మకి నా నమస్కారములు. మీ రాకకోసం ఎదురు చూస్తున్నాము.

ఇట్లు,
మీ కుమారుడు శ్రీనివాసరావు"

"ఈసారి మనం రాలేమనడానికూడా వీల్లేకుండా పకడ్బందీగా చేశాడు ప్రయత్నాలన్నీ." ఉత్తరం మడతపెట్టి టేబులు మీద పెడుతూ అన్నాడు దశరథరామయ్య.

"విమాన ప్రయాణం అంటే మాకు భయం అంటే వినడు కదా...!" అంది సుందరమ్మ వంటింట్లోకి తిరిగి వెడుతూ.

"మనం వెళ్ళి కొన్నాళ్ళు వాడి దగ్గ రుండాలని వాడి తాపత్రయం" అన్నాడు దశరథరామయ్య చిరునవ్వుతో.




# దూరపు కొండలు

పెదపూడి రాజ్యలక్ష్మీదేవి

మరో నిముషంలో పొగలుకక్కే కాఫీ స్టీలు గ్లాసులతో తెచ్చి ఒక గ్లాసు భర్తకిచ్చి మరొకటి తను తీసుకుని పక్కనే ఉన్న కుర్చీలో కూర్చుంది సుందరమ్మ.

"ఇంత పెద్ద ప్రయాణం చెయ్యాలంటే నాకు భయమేస్తోందండీ...!"

"ఏం చేస్తాం? తప్పదు. తీరా వాడు అన్ని ఏర్పాట్లూ చేశాక రామంటే బాధపడతాడు" అంటూ నిట్టూర్చాడు దశరథరామయ్య.

ఇద్దరూ కాఫీ తాగాక ఖాళీ గ్లాసులు పట్టుకుని లోపలికి వెళ్ళింది సుందరమ్మ.

ఒకరోజు శ్రీధర్ వచ్చి వీసా వచ్చిందని చెప్పాడు.

ప్రయాణం రోజు దగ్గర పడింది. బట్టలు సర్దడం అయింది. సీసాల్లో వడ్పళ్ళు, ఊరగాయలు పొళ్ళు రెడీ చేసింది సుందరమ్మ.

ఉన్న ఊరు విడిచి వెళ్ళాలంటే చాలా బాధ అనిపించింది వృద్ధ దంపతులకు. కాని తప్పదు.

విశాఖపట్నం నుంచి ఢిల్లీ ప్లేనులో వెళ్ళి, అక్కడి నుండి న్యూయార్క్ వెళ్ళే ప్లేను అందుకున్నారు. శ్రీధర్ కూడా వారితో పాటు ఢిల్లీ వెళ్ళి వృద్ధ దంపతులను లండన్ వెళ్ళే ప్లేనులో రాత్రి రెండు గంటలకు కూర్చోబెట్టాడు.

అంత పెద్ద ప్లేను ఎన్నడూ చూసి ఎరుగని సుందరమ్మ ఆశ్చర్యంతో నోరావలించింది. నాలుగు వందల మందికిపైగా ఉన్న ఆ ప్లేనులో రెండుచోట్ల 16 ఎం. ఎం. స్క్రీన్స్ ఉన్నాయి. వాటి మీద ఏవో ఇంగ్లీషు సినిమాలు చూపిస్తున్నారు. అంతా ఇయర్ ఫోన్స్ పెట్టుకున్నారు. సీట్లకి స్విచ్‌లు ఎరేంజ్ చేసి ఉన్నాయి. ఎవరికేది కావాలంటే ఆ ఛానల్ నొక్కి వినొచ్చు. ఏదీ వద్దు చదువుకుంటామంటే ప్రతి సీటుకి పై భాగాన ఒక కాంతివంతమైన లైటు ఉంది. ఇవేవీ కూడా అక్కరలేదని విసుగొస్తే హాయిగా వెనక్కి జార్లపడి నిద్రపోవచ్చు—ఇయర్‌ఫోన్స్ తీసేసి.

ఎవరికేనా ఏమేనా కావాలేమోనని అప్పుడప్పుడు కనుక్కుని మెలకువగా ఉన్న వారికెవరికైన

కూల్‌డ్రింక్స్, కాఫీ వగైరా కావలసిన ఉంటే సర్వ్ చేస్తోంది ఎయిర్ హోస్టెస్. బాగా అలసిపోయి ఉన్న దశరథరామయ్య దంపతులు కునికి పాట్లు పడసాగారు.

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నారు. బ్రెడ్, బట్టర్ దశరథరామయ్య తిన్నాడు కాని సుందరమ్మకి నయించలేదు. బిస్కెట్లు తిని కాఫీ తాగింది. లండన్ చేరేటప్పటికి టైము పదకొండు గంటల ఇరవై నిముషాలు అయింది. ఎయిర్‌పోర్ట్‌కి శ్రీనివాసరావు ఫ్రెండ్ రామశాస్త్రి భార్యతో వచ్చి దశరథరామయ్య దంపతులను రిసీవ్ చేసుకున్నాడు.

ప్లేనులో ఏమీ నయించని దశరథరామయ్య దంపతులు వాళ్ళు తెచ్చిన ఇడ్లీలు కారప్పొడిలో అద్దుకుని ఎంతో ఆప్యాయంగా తిన్నారు.

వాచీలో టైము ఆరుగంటలు వెనక్కి తిప్పమని దశరథ రామయ్యకి సలహా ఇచ్చాడు రామశాస్త్రి. ఆశ్చర్యంగా చూస్తున్న దంపతులను చూసి, "ఇప్పుడు మీరు భూగోళానికి ఇవతలవైపున ఉన్నారు. నిజానికి మీరు ఆరుగంటలు ఎక్కువ ప్రయాణం చేసినా ఇక్కడ ఆరుగంటలు వెనక్కి వెడుతుంది. భారత కాలమానం ప్రకారం ఇప్పుడు సాయంత్రం అయిదు గంటల నలభై అయిదు నిముషాలు అయి ఉంటుంది. అవునా...?" అని ప్రశ్నించాడు రామశాస్త్రి.

"నిజమే. నా వాచీలో అయిదు గంటలు నలభై అయిదు నిముషాలు అయింది °న్న!" అంటూ వాచీని సరిచేసుకుని టైము పదకొండు గంటల నలభై అయిదు నిముషాలకి పెట్టుకున్నాడు దశరథరామయ్య.

దశరథరామయ్య దంపతులను టి. డబ్ల్యు. ఎ. ప్లేను ఎక్కించి వీడ్కోలు ఇచ్చారు రామశాస్త్రి దంపతులు.

అనంతమైన అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా ప్లేను వెడుతూంటే కిందికి చూసి విచలిత అయిన సుందరమ్మ శేషతల్పం మీద అనంతపద్మనాభస్వామి పవళించినట్లుగా అనుభూతి చెంది చేతులు రెండూ జోడించి భక్తిప్రపత్తులతో విష్ణుసహస్రనామం జపించుకుంది.

ప్లేను న్యూయార్క్ చేరేటప్పటికి మధ్యాహ్నం రెండు గంటలయింది. ఎయిర్‌పోర్ట్‌కి శ్రీనివాసరావు, భార్య వచ్చారు.

చిరకాలానికి చూసిన ఆనందంతో తల్లిదండ్రులకు పాదాభివందనం చేశాడు శ్రీనివాసరావు. జీన్స్‌లో ఉన్న కోడలిని చూసి హృదయాలు కలుక్కుమన్నా నవ్వు మొహంతో పలకరించారు దశరథరామయ్య దంపతులు.

"ఏంరా...శీనూ...పిల్లలు కులాసాగా ఉన్నారా?" కొడుకుని దగ్గరికి తీసుకుని ఆప్యాయంగా పలకరించాడు దశరథరామయ్య.

"వాళ్ళని కూడా తీసుకు రావలసింది" అంది కోడలు సుశీలతో సుందరమ్మ.

"వాళ్ళనా...! వాళ్ళకి ఎక్కడా టైముండ దత్తయ్యా...! చదివితే చదువు. అది తప్పితే డాన్సు. స్విమ్మింగ్, స్పోర్ట్స్ ఇలా ఏదో ఒక ఎంగేజ్‌మెంటు. ఎప్పుడూ బిజీగా ఉంటారు" అంటున్న కోడలివైపు తెల్లబోయి చూశారు దశరథరామయ్య దంపతులు.

"పదండి నాన్నగారూ-ఇంటికి వెడదాం" సామాను చేతపట్టుకుంటూ అన్నాడు శ్రీనివాసరావు.

సామాన్లు కారు డిక్కీలో పడేశారు.

ముందు తండ్రీ కొడుకులు కూర్చుంటే వెనుక అత్తాకోడళ్ళు కూర్చున్నారు. ఇంకా నలుగురికి సరిపోయే చోటుంది ఆ పెద్ద కారులో.

శ్రీనివాసరావు కారు డ్రైవ్ చేస్తున్నాడు. దారి పొడవునా సుశీల పిల్లల చదువుల గురించి వాళ్ళ పార్టీల గురించి అక్కడ తమ లైఫ్ గురించి, తాము ఎంత గొప్పగా జీవిస్తున్నది క్షణం కూడా నోరు మూత పడకుండా చెబుతూంటే ఆశ్చర్యంగా వింటూ కూర్చుంది సుందరమ్మ.

ఒక్కసారిగా గాలిలోకి ఎగిరి మరో లోకంలో వచ్చి పడ్డట్లుగా ఉందామెకి. ఆకాశాన్నంటే భవనాలు...రోడ్ల మీద చీమలబారుల్లా ఉన్నా నిశ్శబ్దంగా పోయే కార్లు. చిత్ర విచిత్రవేషధారణతో ఉన్న తెల్లవారు. తొడలు దిగని మినీస్కర్ట్స్‌తో ఉన్న అమ్మాయిలు...కొంతమంది అమ్మాయిలు, అబ్బాయిలు కాళ్ళకి చక్రాలు తగుల్చుకుని రోడ్లమీద రయ్యిమని వెళ్ళిపోతూ ఆగవలసిన చోట ఆగుతూ ఉంటే బుగ్గలు నొక్కుకుంది సుందరమ్మ.

ఈస్ట్ సెవెన్త్ స్ట్రీట్‌లో ఉన్న హైరైజ్ బిల్డింగ్‌లో ఏడో అంతస్తులో ఉంటున్నాడు శ్రీనివాసరావు. బిల్డింగ్ ముందు కారు ఆగింది. సామాన్లు కిందికి దింపి అంతా దిగాక కారుని తీసుకువెళ్ళి గరాజ్‌లో పార్క్ చేసి వచ్చాడు శ్రీనివాసరావు.

అంతా కలసి లిఫ్ట్‌లో పైకి వెళ్ళారు.

వీళ్ళు వెళ్ళేసరికి రాజేష్ సోఫాలో జార్లపడి ఏదో తింటూ వీడియో చూస్తున్నాడు. సుధ పియానో వాయించుకుంటోంది.

పెద్దవాళ్ళను చూసి ఇద్దరూ గుడ్‌ఆఫ్టర్‌నూన్ చెప్పారు. అంతా సోఫాలో కూర్చున్నారు.

"సుధ ఎంత ఎదిగిపోయింది-?" ఆశ్చర్యంగా అంది సుందరమ్మ. పెద్ద పెద్ద కళ్ళతో తెల్లగా-నాజూకుగా ఎదిగిపోయిన మనుమరాలిని చూస్తూ.



పియానో ముందు నుంచి లేచి సుధ మళ్ళ దగ్గరికి వచ్చింది.

"మీరు దాన్ని చూసి ఆరేళ్ళవుతోంది కదత్త య్యా...!" అంది సుశీల. ఆరేళ్ళక్రితం ఒకసారి శ్రీనివాసరావు కుటుంబంతో ఇండియా వెళ్ళి వచ్చా డు.

సుధ అందమంతా గొనుతో పాడైనట్లని పించింది సుందరమ్మకి. కాని ఆ మాట పైకి అనలేదు.

"గ్రాండ్‌మా.."గునుస్తూ అంది సుధ.

"ఏమ్మా...?" మనుమరాలిని దగ్గరికి తీసు కుంటూ అంది సుందరమ్మ.

"మీరిక్కడే ఉండి పోండి."

"అలాగేనమ్మా-" అంది సుందరమ్మ నవ్వుతూ. "ఏమిట్రా రాజేష్ తింటున్నావు-?" అంది మనవ డి వేపు చూసి.

"హాంబర్గర్ తింటున్నాను గ్రాండ్ మా"

"అంటే- ఏమిట్రా అది-?" కుతూహలంగా ప్ర శ్నించింది సుందరమ్మ.

"అది- అది" అంటూ నసుగుతున్నాడు శ్రీనివా సరావు.

"హాంబర్గర్ ఇక్కడ చాలా పాపులర్ గ్రాండ్ మా! ఒకసారి రుచి చూస్తే మరి వదిలిపెట్టవ్- మధ్య పాఫ్ పెట్టి అటూ ఇటూ సాండ్ విచ్ చేస్తారు" అని సుధ చెవుతూంటే దశరథ రామయ్యకి నోట మాట రాలేదు.

"పాఫ్ అంటే ఏమిట్రా?" అమాయకంగా అడు గుతున్న తల్లిని చూసి- "అదా- ఇక్కడ తయారు చేసే వంటకంలే" అంటూ సర్ది చెప్పాడు శ్రీనివా సరావు.

"అది కొనవద్దని ఎన్నిసార్లు చెప్పాలిరా రాజేష్ నీకు?" కోపంగా అంది సుశీల.

"సారీ... మమ్మీ...! దిస్ - ఈజ్ - సో - డెలిషస్ - ఐ - లైక్ - దిస్ ... సోమచ్ దట్సాల్-!" అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు రాజేష్.

"రాజేష్ కూడా బాగా పాడుగైదిగిపోయాడు" అంది సుందరమ్మ.

"బుద్ధే ఎదగలేదు" అంది సుశీల విసుగ్గా.

"బాగుందే సుశీలా...! పిల్లలు - వాళ్ళకి నచ్చి నది తింటారు. అందులో తప్పేముంది-?" మనవ డిని వెనకేసుకొస్తూ అంది సుందరమ్మ.

సుశీల మౌనం వహించింది.

సుందరమ్మ ప్రక్క కూర్చున్న సుధ వాచీ చూసుకుని -

"ఓ- గాడ్-!" అంటూ హఠాత్తుగా లేచి నిలబడి, "ఎక్స్క్యూజ్ మీ - గ్రాండ్ మా! నాకు ఒక ఎపా యింట్‌మెంట్ ఉంది. వెళ్ళాలి" అంటూ సుందర మ్మ నుదుటి మీద ముద్దు పెట్టుకుని హడావుడిగా హైహీల్స్ వేసుకుని చకచకా వీధిలోకి వెళ్ళిపో యింది సుధ.

"అదేమిట్రా అబ్బాయి - సుధ ఒక్కర్తే వెళ్ళగల దా?" ఆశ్చర్యంగా అంది సుందరమ్మ.

అప్పుడే గదిలోంచి బయటికి వస్తున్న రాజేష్ ఆ మాటలు విని గట్టిగా నవ్వేశాడు. "వెళ్ళక -! దానివెంట బాడీగార్డులా ఎవరెడతారు గ్రాండ్ మా? ఇక్కడ ఎవరి పనులు వారివి. ఒకరి వ్యక్తిగత విషయాల్లో మరొకరు కలగజేసుకోరు" అంటున్న రాజేష్‌ని చూసి ఒక్క క్షణం తెల్లబోయింది సుందరమ్మ.

"అయితే - ఏం రా శీనూ! ఎంతెంత దూరాల యినా సుధ అలా ఒక్కర్తే వెళ్ళిపోగలదా-?" అంది కొడుకు వైపు తిరిగి.

"అంతే అమ్మా! అందరం బిజీగా ఉంటాం. దాని వెంట తోడు వెళ్ళే టైముండదు. అయినా సుధ ఏమన్నా చిన్న పిల్లగనుకనా... దారి తెలి యక పోవడానికి" అంటూ నవ్వేడు శ్రీనివాసరావు.

"దారి తెలియక కాదురా... తెలిసి తెలియని వయస్సులో తప్పు దారి తొక్కుతుందేమోనని..." గొంతుదాకా వచ్చిన మాటల్ని పైకి రానీయలేదు సుందరమ్మ- గుమ్మంలో అడుగు పెట్టిందో లేదో పెద్దరికం చెలాయిస్తోందని కొడుకూ, కోడలూ ఎక్కడనుకుంటారో అని.

"సుధకి అస్సలు టైముండదు అత్తయ్యా...! ఒక్క క్షణం ఐడిల్‌గా ఉండాలన్నా దానికి ఇష్టం ఉండదు. కాళ్ళూ, చేతులూ కడుక్కోండి. కాఫీ కలిపి తెస్తాను" అంటూ లేచి వంటింటి వేపు వెళ్ళింది సుశీల.

సుందరమ్మ లేచి బాత్ రూములోకి వెళ్ళింది.

దశరథరామయ్య మొహం కడుక్కోవడానికి వాష్ బేసిన్ దగ్గరికి వెళ్ళాడు.

*** *** ***

సుందరమ్మ, దశరథ రామయ్య న్యూయార్క్ వచ్చి రెండు నెలలు కావస్తోంది. ముఖ్యమైన స్థలాలన్నీ శ్రీనివాసరావు కార్లో తీసుకువెళ్ళి చూ పించాడు. ఎక్కడేనా పార్టీలకి పిలిస్తే కొడుకూ, కోడలూ వెళతారు. వృద్ధ దంపతులు ఇంట్లోనే ఉంటారు. వాళ్ళు రమ్మన్నా వీళ్ళకి వెళ్ళబుద్ధి కాదు. ఆ మనుష్యుల మధ్య ఇమడలేరు. ఆ వంటకాలు. టేబుల్ మీల్స్ - అవన్నీ చూస్తుంటే ఆకలి చచ్చిపోతుంది. ఎక్కడికీ వెళ్ళరు. ఇండి యా నుంచి వచ్చేటప్పుడు తమతో దేవతా విగ్రహా లు తెచ్చుకున్నారు. మడిగా ఇంత వంట వండి పూజ చేసి నైవేద్యం పెట్టి తను భోజనం చేసి, మిగతాది బల్ల మీద పెట్టేస్తుంది సుందరమ్మ. పట్టు పంచె కట్టుకుని కాస్సేపు దేవుడి దగ్గర తనకి వచ్చిన స్తోత్రాలు చదువుకుని అప్పుడు భోజనానికి వస్తాడు దశరథ రామయ్య. ఈ లోపల వచ్చిన వాళ్ళకి తలొకసారీ భోజనం వడ్డిస్తూం టుంది సుశీల. ఓపిక ఉంటే సుందరమ్మే వడ్డిస్తుం ది. విశాఖపట్నంలో అయితే తమ వయస్సు వాళ్ళంతా చేరి పురాణ కాలక్షేపం చేసేవారు. ఇక్కడ మధ్యాహ్నం పూట నిద్ర పోవడం అలవాట యింది సుందరమ్మకి. పనులన్నీ త్వరగా అయిపో యే సాధనాలు ఉన్నాయి ఇక్కడ. బట్టలుతకడం, పిండి రుబ్బడం, ఇల్లు తుడవడం లాంటి కష్టమై న పనులు కూడా నిముషాల మీద అయిపోతాయి.

ఆ రోజు సుధకి అన్నం వడ్డిస్తున్న సుందరమ్మ మనవరాలు ఎప్పట్లా లేదని గ్రహించింది.

"ఏమ్మా సుధా... అలా ఉన్నావు-? ఒంట్లో బాగా లేదా-?" అంటూ ప్రశ్నించింది.

"అన్నం సయించడం లేదు - గ్రాండ్ మా- సారీ -!" అంటూ కంచం ముందు నుంచి లేచి వెళ్ళి వాష్ బేసినులో భళ్ళున వాంతి చేసు కుంది సుధ.

కంగారుగా వచ్చి మనవరాలి వీపు మీద రాయ సాగింది. సుందరమ్మ. "పైత్యం చేసినట్లుందమ్మా - అన్నం కూడా సయించడం లేదు."

వాంతి చేసుకున్నాక నోరు పుక్కిలించి కాసే పు పడుకుంటానంటూ తన గదిలోకి వెళ్ళిపో యింది సుధ.

దీర్ఘంగా నిట్టూర్చింది సుందరమ్మ.

"ఏమిటో ఈ పెంపకాలు...?" అనుకుంది కూతురు వాంతి చేసుకోవడం విని కూడా రాని కోడలిని తలుచుకుంటూ.

'పిల్లల మనస్సులో ఏమనుకుంటున్నారో తెలు సుకోవడానికి ప్రయత్నించరు తల్లిదండ్రులు. చిన్నప్పటి నుంచి వేరే గదుల్లో పడుకో పెట్టేస్తారు. తల్లిదండ్రుల ప్రేమ, లాలనఅవసరమయ్యే లేత వయస్సుల్లోనే వంటరి రాత్రులు గడపవలసిన దుర్భర పరిస్థితి ఈ ఆధునిక యుగంలో పిల్ల లది' అనుకుని భారంగా నిట్టూర్చింది సుందర మ్మ.

ఆ సాయంత్రం కొడుకు ఆఫీసు నుంచి వచ్చాక నెమ్మదిగా కదిపింది.


"ఒరేయ్... శీనూ... నువ్వేం అనుకోకపోతే ఒక మాట చెప్తారా...!"

ఉప్మా తినడం ముగించిన శ్రీనివాసరావు కాఫీ సిప్ చేస్తూ "ఏమిటమ్మా...?" అన్నాడు.

"మన సుధ గురించేరా... పిల్ల అదోలా ఉంది. ఇవేళ అన్నం కూడా సరిగా తింది కాదు."

"దానికేమిటమ్మా - హోమ్ వర్క్ చేయలేదని స్కూల్లో చివాట్లు వేసి ఉంటారు. దాంతో సుధా ఫ్రెండ్స్ కాంటీనుకి వెళ్ళి పార్టీ చేసుకుని ఉంటా రు" అని తన జోక్‌కి తనే ఫెళ్ళున నవ్వేడు శ్రీనివాసరావు.

"నీకన్నీ నవ్వుతాలే...! ఒరేయ్ శీనూ! ఎదుగు



తున్న ఆడ పిల్లని కాస్త జాగ్రత్తగా చూసుకోవాలిరా. ఆ తరువాత ఎటునుంచి ఎటొచ్చినా బాధపడేది మనమే...!"

"అలా చివాట్లు పెట్టండత్తయ్యా - ఈ మనిషికి నేను చెబితే అస్సలు తలకెక్కదు. పిల్లలేం చేసినా పట్టించుకోరు.ఏమన్నా అంటే వెస్టన్ కల్చర్ అంటారు. పార్టీలూ, పిక్నిక్‌లూ, సినిమాలూ, అర్థరాత్రి దాటితే కాని ఇంటి మొహం చూడరు. కాస్త మందలించండీ అంటే వినరు. కన్న తల్లి బాధ ఆయనకేం తెలుస్తుంది-?" గద్గద కంఠంతో అంది సుశీల.

"మరే...! అక్కడికి నువ్వే కన్న తల్లివి. నేను తండ్రిని కాను" వెటకారంగా అన్నాడు శ్రీనివాసరావు.

"మేం వచ్చినప్పటి నుంచీ చూస్తున్నాను. పిల్లలు రోజూ రాత్రి లేటుగా రావడమే. ఏమిటంటే డాన్సులూ... పార్టీలూ... ఈ పిల్లల వరుస నాకేం నచ్చడం లేదురా అబ్బాయ్...!" అన్నాడు అక్కడే కూర్చుని పేపరు చూస్తున్న దశరథ రామయ్య.

"మీకు నేనో విషయం చెప్పాలి" అంది సుశీల. "మన పొరుగింటి జాన్, మేరీ నిన్న 'స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ' చూడ్డానికి వెళ్ళారుట."

"అందులో కొత్తేముంది - ఎందరో వెళుతుంటారు ఆ విగ్రహాన్ని చూడ్డానికి."

"పూర్తిగా విని మాట్లాడండి. వాళ్ళు వెళ్ళే ఫెర్రీలో మన సుధ దానితో పాటు ఒక నీగ్రో కుర్రాడు కూడా ఉన్నారుట."

శ్రీనివాసరావు నొసలు ముడిపడింది. దశరథ రామయ్య నమ్మలేనట్లు చూశాడు. సుందరమ్మ దిగ్భ్రాంతురాలైంది.

"వాళ్ళిద్దరూ ఒకటే కబుర్లట. ఒకరి భుజాల మీద మరొకరు చేతులు వేసుకుని నవ్వుకుంటూ మాట్లాడుకుంటున్నారుట- పరిసరాలు కూడా మరిచిపోయి. న్యూయార్క్ మహా నగరం గొడ్డు పోయినట్లు మీ సుధకి ఆ నీగ్రో కుర్రాడే నచ్చాడా -?" అని మేరీ అంటూంటే సిగ్గుతో చచ్చిపోయాననుకోండి నమ్మండి" అని సుశీల చెపుతూంటే శ్రీనివాసరావు మొహంలో రంగులు మారాయి.

"సుధా...! సుధా...!!" కోపంగా అరిచాడు.

"జాగ్రత్తగా చెప్పరా శీనూ! దానికసలే ఒంట్లో బాగాలేదు" అన్నాడు దశరథ రామయ్య.

"ఏం డాడీ - పిలిచారా!" అంటూ వచ్చింది సుధ గదిలోంచి.

వాంతి అవడంతో కాబోలు మొహమంతా పీక్కుపోయి లంఖణాలు చేసిన దానిలా ఉంది.

"ఏమ్మా - నువ్వు నీగ్రో కుర్రాడితో ఫ్రెండ్ షిప్ చేస్తున్న విషయం నిజమేనా -?" నార్మల్‌గా ఉండడానికి ప్రయత్నిస్తూ అడిగాడు.

కొంచెం సేపు తటపటాయించి చివరికి - "నిజమే డాడీ...!" అని ఒప్పేసుకుంది సుధ.

"ఎందుకిలాంటి పాపిష్టి పని చేశావే...?" అంది సుశీల కోపంగా.

"ఎందుకిలా చేశావు సుధా...? నేను పడ్డ కష్టాలు నా పిల్లలు పడకూడదనే ఇండియా నుంచి ఇంత దూరం వచ్చాను. మీకు బంగారు భవిష్యత్తుకు బాట వేద్దామనుకున్నాను. నోట్లో మాట నోట్లో ఉండగానే మీక్కావలసినవన్నీ అమరుస్తున్నాను. నీకేం తక్కువ చేశానని ఇలాంటి పని చేశావ్-? ఈ చదువయ్యాక మంచి ఇండియన్ కుర్రాడిని చూసి మేరేజ్ సెటిల్ చేద్దామనుకుంటూంటే ఎవరూ దొరకనట్లు నీగ్రోతో ఫ్రెండ్ షిప్ చేస్తావా-?" అతని ప్రమేయం లేకుండానే శ్రీనివాసరావు కంఠం కఠినంగా మారిపోయింది.

"డాడీ -! నేను జార్జిని ప్రేమిస్తున్నాను. చేసుకుంటే అతడినే మారేజ్ చేసుకుంటాను. మన హిందూ మతమన్నా, మన కల్చరన్నా అతడికి ఎంతో ఇష్టం."

నిర్భీతిగా మాట్లాడుతున్న సుధని చూసి నిశ్చేష్టులైపోయారంతా.

"నేను అంటూనే వచ్చాను. ఆడ పిల్లలకంత స్వేచ్ఛ ఇవ్వకూడదండీ అని. పరాయి దేశం వచ్చినా మన హద్దుల్లో మనం ఉండాలని అంటే నా మాట విన్నారా-? ఇప్పుడు చూడండి. ఏమంటోందో-?" అంటూ ఓ విసురు విసిరింది సుశీల.

సుందరమ్మ మాటలు మరిచిపోయిన దానిలా కూర్చుండి పోయింది.

"తల్లీ ... సుధా...! నీ కిప్పుడు వయస్సెంత -?" మనవరాలిని ప్రశ్నించాడు దశరథ రామయ్య.

"మొన్నీ మధ్యే పదిహేను వెళ్ళింది మామగారూ-!" కన్నీళ్ళు తుడుచుకుంటూ అంది సుశీల.

"పదహారేళ్ళ ఆడపిల్లకి రావలసిన ఆలోచనలు కావమ్మా సుధా నివి. పాశ్చాత్య నాగరికత వల్ల మీలో వస్తున్న మార్పులు కాని, నీకు, ఆ అబ్బాయికి మధ్య ఉన్న అనుబంధం అన్న మీద చెల్లెలికి ఉండే అభిమానం. లేత వయస్సుల్లో ఒకరి మీద ఒకరికి ఏర్పడ్డ స్నేహానికి ప్రేమ అని పేరు పెట్టి తుచ్ఛ కామంతో కలుషితం చెయ్యకూడదు తల్లీ...!" అనునయంగా అన్నాడు దశరథ రామయ్య.

దెబ్బతిన్నట్లుగా చూసింది సుధ.

"కాదు గ్రాండ్‌పా...మాది అన్నా చెల్లెళ్ళ అనుబంధం కాదు. మే మిద్దరం పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాం."

"ఎంత ధైర్యమే నీకు?" గొంతు చించుకుని అరిచింది సుశీల.

"ఆ అబ్బాయి ఏం చేస్తున్నాడు?" ప్రశ్నించాడు దశరథరామయ్య.

"నాకు ఒక సంవత్సరం సీనియర్."

"ఇప్పుడు పెళ్ళి చేసుకుంటే ఎలా బ్రతకాలనుకుంటున్నారు?"

"ఎలాగోలా బ్రతకలేకపోము గ్రాండ్‌పా."

"ఈ పెళ్ళి జరిగితే నీ కీ ఇంట్లో స్థానం లేదు" కోపంతో ఉగ్రుడయ్యాడు శ్రీనివాసరావు.

తండ్రి మాటలకు వెంటనే రియాక్ట్ అయింది సుధ. "పెద్దలు వద్దనేసరికి మనసుని చంపుకుని మరొకడి చేత మెడలో తాళి కట్టించుకుందుకు నేనేం భారతదేశంలో పెరగలేదు డాడీ... అమెరికన్ అమ్మాయిలా పెరిగాను. అలాగే ఆలోచిస్తాను. నాకు ఆత్మవిశ్వాసం ఉంది. ఎలాగో అలా బ్రతకలేకపోము."

"నా మాట విని ఆ నీగ్రో కుర్రాడి స్నేహం మానవే! ఏ ఇండియన్ కుర్రాడితోనో ఫ్రెండ్‌షిప్ చెయ్యి" అంది సుశీల.

సుధ మారు మాట్లాడకుండా తన గదిలోకి వెళ్ళిపోయింది. ముఖ్యమైన సామాన్లు సర్దుకుని పెట్టె చేతపట్టుకుని వచ్చింది.

"మీ మాట ప్రకారమే నేను వెళ్ళిపోతున్నా డాడీ...!"

"ఎక్కడికి...?" తెల్లబోతూ అన్నాడు శ్రీనివాసరావు.

"జార్జి దగ్గరికి" స్థిరంగా సమాధానం చెప్పింది సుధ.

"నీకేమన్నా బుద్ధి ఉందా లేదా...? అమెరికన్లు కూడా హీనంగా చూసే నీగ్రోని పెళ్ళి చేసుకుంటానంటావా? మైనారిటీ తీరని నిన్ను ఎత్తుకెళ్ళాడని వాడి మీద కేసు పెడతాను." కోపంగా అన్నాడు శ్రీనివాసరావు.

"మీ అమ్మాయి క్షేమం కోరేవారయితే ఆ పని చెయ్యకండి. జార్జి రూపం నాలో పెరుగుతోంది. మమ్మల్ని విడదియ్యాలని చూడకండి. బై...బై..." పెట్టె చేతపట్టుకుని ఎపార్ట్‌మెంట్ తలుపు తెరుచుకుని వెళ్ళిపోయింది సుధ.

"అమ్మాయి అలా వెళ్ళిపోతూంటే ఆపరేమండీ?" ఏడుస్తూ అంది సుశీల.

"మన లెక్కలేనట్లుగా అంత పొగరుగా వెళ్ళిపోతుంటే ఏం అనను? నాకేనా అంత పౌరుషం లేనిది?" అంటూ పేపరుమొహానికి చాటు చేసుకున్నాడు శ్రీనివాసరావు.

జరిగిన సంఘటనతో వృద్ధ దంపతులు క్రుంగిపోయారు.

ఇంట్లో స్మశాన నిశ్శబ్దం ఆవరించుకుంది.

ఆ రోజు రాత్రి రాజేష్ లేటుగా వచ్చాడు. దగ్గరికి వస్తే విస్కీ వాసన గుప్పుమంటోంది.



"ఏంరా...రాజేష్...తాగి వచ్చావా...?" అంది సుందరమ్మ బాధగా, "సుధ చూడరా...ఎంతపని చేసిందో...నీగ్రో కుర్రాడిని పెళ్ళి చేసుకుంటానని వెళ్ళిపోయింది."

"మంచిపని చేసింది. నచ్చినవాడిని చేసుకోవడంలో తప్పులేదు గ్రాండ్. మా." ముద్ద ముద్దగా వస్తున్నాయి మాటలు.

"మంచి పని చేసిందా? ఏం మాటలు రా రాజేష్...! నువ్వు కూడా ఏ నీగ్రోపిల్లనో కట్టుకుంటానంటావేమిటి?" అంది సుందరమ్మ గద్గద కంఠంతో.

"అంతా నాస్టీ పని చెయ్యను గ్రాండ్‌మా! ఇవేళ పార్టీలో రోజలిన్ నాతో డాన్స్ చేసింది. షియాజ్ మార్వెలెస్! అంత అందం ఎప్పుడూ చూడలేదు" అంటూ గదిలోకిపోయి బూట్లయినా విప్పుకోకుండా మంచం మీద అడ్డంగా పడిపోయాడు.

సుందరమ్మ కంగారుగా సుశీల దగ్గరికి వెళ్ళింది.

మంచం మీద పడుకుని కునికిపాట్లు పడుతున్న కోడల్ని లేపి, "సుశీలా...సుశీలా...ఈ ఇంటికేదో శనిపట్టబోతోందే! సుధకి పట్టిన దయ్యమే రాజేష్‌కి కూడా పట్టబోతోందే...!" అంది కన్నీళ్ళతో.

"అత్తయ్యా...! మీ అబ్బాయి పిల్లలకి స్వేచ్ఛ ఇచ్చారు, వాళ్ళు అలా తయారయ్యారు. ఆడవాళ్ళం...మనమేం చేస్తాం చెప్పండి? బాధ పడటం తప్పించి" గద్గద కంఠంతో అంది సుశీల.

'సుధ ఎందుకిలా ప్రవర్తించింది? అసలు సుధకింత ధైర్యం ఎలా వచ్చింది? పెంపకంలో దోషమా? లేక పాశ్చాత్య నాగరికతా ప్రభావమా?' అన్న ప్రశ్నలు ఆ వృద్ధ దంపతులని వేధించసాగాయి. 'అమెరికాలో పెరిగబట్టి సుధ ఇలా ప్రవర్తించింది. ఇదే భారతదేశంలో అయితే ఆడపిల్ల ఎప్పుడూ తనంతతాను ధైర్యం చెయ్యలేదు—తల్లిదండ్రుల నిర్ణయానికి కట్టుబడి ఉంటుంది కాని' అని సుందరమ్మ, దశరథరామయ్యల నమ్మకం.

సుధ ఇంట్లోంచి వెళ్ళిపోయాక వృద్ధ దంపతులు మెంటల్‌గా షాక్ అయ్యారు. శ్రీనివాసరావు సంగతి చెప్పనక్కరలేదు. పైకి గంభీరంగా ఉంటున్నాడే కాని నలుగురూ అనే మాటలు అతన్ని క్రుంగదీస్తున్నాయి.

ఒకనాడు శ్రీనివాసరావు ఇంటికి అతని స్నేహితుడు రామ్మూర్తి వచ్చాడు ఫామిలీతో. అతనికి ఒక్కర్తే కూతురు-రజని అని.

కాఫీ ఫలహారాలు అయ్యాక మాటల సందర్భంలో తాము వచ్చేనెల ఇండియా వెడుతున్నామని, రజనికి సంబంధం స్థిరపడిందని చెప్పారు రామ్మూర్తి దంపతులు.

ఆశ్చర్యపోయారు శ్రీనివాసరావు, భార్య.

"అలాగా! చాలా సంతోషం. ఇంతకీ వరుడు ఏం చేస్తున్నాడు?" అని ప్రశ్నించాడు శ్రీనివాసరావు.

"ఢిల్లీలో స్టేట్ బ్యాంక్‌లో ఆఫీసరుగా చేస్తున్నాడు. ఈ సంబంధం మా బావమరిది ద్వారా కుదిరింది. అమ్మాయి ఫొటో చూసి ఇష్టపడ్డారు."

"కేవలం ఫొటో చూసి ఇష్టపడ్డారా?" ఆశ్చర్యపోతూ అంది సుశీల. "మరి వధూవరులు చూసుకోనక్కర లేదా?"

"వేల మైళ్ళ దూరంలో ఉంటే అవన్నీ ఎలా కుదురుతాయమ్మా...?" అన్నాడు రామ్మూర్తి. "వాళ్ళది మంచి కుటుంబం. పిల్లవాడు బుద్ధిమంతుడని మా బావమరిది రాశాడు."

"డౌరీ ఏమన్నా ఉందేమిటి?" ప్రశ్నించాడు శ్రీనివాసరావు.

"మాకు ఒక్కర్తే అమ్మాయి కదా...! మా తరవాత అంతా దానిదే! ప్రస్తుతానికి లోపాయకారీగా అయిదు లక్షలు అల్లుడికి ఇస్తున్నాను."

"అయిదు లక్షలు కట్నమా?" ఆశ్చర్యంగా అన్నాడు శ్రీనివాసరావు.

"కట్నం కాదు. బహుమతి." నవ్వుతూ సరిదిద్దాడు రామ్మూర్తి.

పెద్దవాళ్ళు మాట్లాడుకుంటున్నంత సేపూ వాళ్ళ అమ్మాయి రజని మౌనంగా టి. వి. చూస్తూ కూర్చుంది.

వెళ్ళేముందు "మీరేం అనుకోకంటే నాదో మాట శ్రీనివాసరావుగారూ-మీరు చాలా పొరపాటు చేశారండీ. అమ్మాయిని అలా వదిలేయకుండా ఉండవలసింది. నయానో భయానో సుధకి నచ్చజెప్పి నీగ్రో కుర్రాడితో లింకు తెగ్గొట్టి మనవాళ్ళ పిల్లాడినెవరినైనా చూసి మూడు ముళ్ళూ వేసెయ్యవలసింది. ఇద్దరికీ ఇంకా చదువులైనా పూర్తవలేదు. జాతికాని వాడితో సుధ ఏం బాధలు పడుతుందో ఏమో...! పిల్లలు ఎగరేసిన గాలిపటాల్లాంటి వారు. వాళ్ళకి కొంచెం స్వేచ్ఛ ఇచ్చినా మన మాట జవదాటకుండా చూసుకోవాలి—గాలిపటాలను ఎగరేసేటప్పుడు చెట్లకొమ్మలో చిక్కుపడకుండా, ముళ్ళకంపల్లో ఇరుక్కోకుండా ఎంత జాగ్రత్తగా చూసుకుంటామో..." అని రామ్మూర్తి అంటూంటే దుఃఖం అపుకోలేని సుశీల చటుక్కున లేచి లోపలికి వెళ్ళిపోయింది.

"మీకు బాధ కలిగించినట్లున్నాను. క్షమించండి" అన్నాడు రామ్మూర్తి.

"మీరు చెప్పింది కరక్టే...రామ్మూర్తిగారూ...సుధ అలా వెళ్ళిపోతూంటే ఆపాలని కూడా తోచలేదు మాకు. నా మాట కాదందనే కోపంతో ఊరుకున్నానే కాని దాన్ని బలప్రయోగం చేసి ఆపాలని కూడా నాకు తోచలేదు." పశ్చాత్తాపడుతున్నట్లుగా అన్నాడు శ్రీనివాసరావు.

పది నిముషాల తరువాత మొహం కడుక్కుని వచ్చింది సుశీల.

బాగా ఏడ్చినట్లు ఎర్రగా ఉన్నాయి ఆమె కళ్ళు.

"మిమ్మల్ని బాధ పెట్టాం. వెరీ...వెరీ...సారీ...!" అని క్షమార్పణలు చెప్పుకుని కాసేపు కూర్చుని వెళ్ళిపోయారు రామ్మూర్తి కుటుంబం.

"పూర్వం ఎంత చలాకిగా ఉండేది రజని? ఇదివరకు వచ్చినప్పుడు "ఆంటీ...ఆంటీ...!" అంటూ ఎంత ఉత్సాహంగా కబుర్లు చెప్పింది. ఈవేళ వచ్చినప్పటి నుంచీ మూగనోము పట్టినదానిలా కూర్చుంది" అంది సుశీల.

"ఏమైనా రామ్మూర్తి చాలా తెలివైన వాడు. రజని అమెరికన్ కుర్రాడితో డేటింగ్‌కి వెళ్ళి కడుపు తెచ్చుకుంటే గప్‌చిప్‌గా ఎబార్షన్ చేయించాడు. ఇప్పుడు అయిదు లక్షల కట్నంతో ఇండియన్ అల్లుడిని కొనుక్కుంటున్నాడు. కట్నం మీది ఆశతో పిల్లని చూడనైనా చూడకుండా పెళ్ళికి ఒప్పుకుంటున్నాడు అతగాడు-!" వెటకారంగా అన్నాడు శ్రీనివాసరావు.

"అంతా మనలాగే ఉంటారా-?" అక్కసుగా అంది సుశీల.

"ఇంత డబ్బు సంపాదించారు ఎందుకూ- ఏం చేసుకోవాలని-? సుధ అలా నీగ్రో కుర్రాడితో పోయింది. మరో వైపు రాజేష్ అమెరికన్ పిల్లతో స్నేహం చేస్తున్నాడు. పరాయి దేశం వచ్చి మన సంస్కృతిని మరచిపోతే - ఇదిగో - ఇలాంటి ఉత్పాతాలే సంభవిస్తాయి. సరైన మార్గాన లేకపోయాక ఎంత గొప్ప స్థితికి వస్తేనేమిటి-? ఎంత డబ్బు సంపాదిస్తేనేమిటి-?"


భార్య మాటలు చెవుల్లో గింగురుమంటూంటే ఆ రాత్రి శ్రీనివాసరావుకి నిద్ర మాత్రలు మామూలు కన్నా ఎక్కువ మోతాదు అవసరమయ్యాయి.

"ఏల పడపైచితె మిన్నులు పడ్డచోట-"

పాద లేపనం కరగిపోగా, 'కాశీ, ప్రయాగ వంటి పుణ్య క్షేత్రాలెన్నో ఉండగా ఈ హిమన్నగ సానువులకు రావాలనే బుద్ధి ఎందుకు పుట్టాలి నాకు-? బుద్ధి జాడ్య జనితోన్మాదుల్ కదా శ్రోత్రియుల్! అని విచారిస్తున్న ప్రవరాఖ్యుడిలా ఉంది నా పరిస్థితి. ఉన్న దానితో తృప్తిపడి జన్మ భూమిలోనే ఉండక ఏం బావుకుందామని వచ్చాను ఈ పశ్చిమార్థ గోళానికి-? అసలు ఎందుకు వచ్చాను-? భారతదేశంలోనే ఉండి ఉంటే ఎంత బాగుండేది...? ఇలాంటి సమస్యలుండేవి కావుకదా-?' నిద్ర మాత్రల ప్రభావానికి కళ్ళు మూతలు పడుతూంటే మనస్సు ఆలోచిస్తోంది.

*** *** ***

ఇంట్లో అందరికీ రోజులు భారంగా గడుస్తున్నాయి.



రాజేష్‌కి మాత్రం కాదు.

అతని మధ్య చాలా ఉల్లాసంగా ఉంటున్నాడు. ఇంట్లో ఉన్నంత సేపూ టేప్ రికార్డర్ లేదా రేడియో గ్రాం అలా మోగుతూనే ఉంటాయి.

ఏ పని చేస్తున్నా అతడు ఏదో వెస్టర్న్ ట్యూన్ హమ్ చేస్తూనే ఉంటాడు.

ఇక వీధిలోకి వెళితే ఇయర్ ఫోన్స్ ఎప్పుడూ చెవుల్ని అంటిపెట్టుకునే ఉంటాయి. మాట్లాడినప్పుడు కూడా డిస్కో చేస్తున్నట్లు కాళ్ళూ చేతులూ ఊపుతూనే ఉంటాడు.

రాజేష్‌కి బుద్ధి చెప్పాలని, మంచి మార్గాన పెట్టాలని ప్రయత్నించారు దశరథ రామయ్య దంపతులు. కాని లాభం లేకపోయింది.

చలికాలం ప్రవేశించింది. హడ్సన్ రివర్ గడ్డకట్టుకుపోయింది. రివర్ మీద ఒకనాడు స్కేటింగ్‌కి వెళ్ళిన శ్రీనివాసరావు అప్పటికే అక్కడ స్కేటింగ్ చేస్తున్న కొడుకునీ, అతనితో పాటు ఉన్న అమెరికన్ అమ్మాయినీ చూశాడు.

అంతులేని ఆనందంతో నవ్వుతూ, తుళ్ళుతూ జీవితానందానికి ప్రతినిధుల్లా ఉన్న ఆ యువ జంటని చూసి హృదయంలో ముల్లు దిగబడినట్లయిన శ్రీనివాసరావు గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి తండ్రికీ, కొడుక్కీ మధ్య పెద్ద గొడవ అయింది.

అసలే కూతురు చేసిన గాయంతో కుతకుతలాడుతున్న శ్రీనివాసరావు కొడుకు అమెరికన్ అమ్మాయితో ఫ్రెండ్ షిప్ చెయ్యడం చూసి అగ్గి మీద గుగ్గిలం అయిపోయాడు.

"ఆ పిల్లకీ - నీకూ ఏమిటి సంబంధం? నిజం చెప్పు - ఉత్త స్నేహమేనా లేక - ?" అంటూ నిలదీశాడు కొడుకుని.

"ఉత్త స్నేహం కాదు డాడీ - మాది గట్టి స్నేహమే - కాని ఇనుము మాత్రం కాదు. మా స్నేహంలో స్వీట్ ఫ్రాగ్రన్స్ మిళితమై ఉంది డాడీ-! ఈ అనుభూతి కొత్తది. ఇది వరకెన్నడూ అనుభవానికి రానిది. రోజిలిన్‌తో స్నేహం నా జీవితానికి కొత్త అర్థాలు చెపుతోంది. కొత్త విలువలను ఆపాదిస్తోంది. రోజిలిన్ నా కోసమే పుట్టిందనిపిస్తోంది. రియల్లీ - డాడీ - ఐ లవ్ - హర్. రియల్లీ - విత్ మై - హోల్ హార్ట్ - ఐ యామ్ - లవింగ్ - హర్ - విత్ అవుట్ రోజిలిన్ - ఐ కెనాట్ - లివ్ -!"

మాట పూర్తయిందో లేదో రాజేష్ చెంప ఛెళ్ళుమంది.

చెంప చేత్తో పట్టుకుని తండ్రి వైపు కన్నీళ్ళతో చూశాడు రాజేష్.

"ఇడియట్-! మన సంస్కృతేమిటి-? మన సంప్రదాయమేమిటి? విదేశంలో ఉన్నంత మాత్రాన పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ప్రవర్తిస్తావా - ? మన మతాన్ని మరచి ఆ క్రిస్టియన్ పిల్లతో స్నేహం చేస్తావా - ?" గుడ్లెర్ర చేసి కోపంతో ఉరిమాడు శ్రీనివాసరావు.

"చేస్తే తప్పేమిటి డాడీ-? అందరిలోనూ ప్రవహించేది ఒకటే రక్తం అయినప్పుడు, భాషలు వేరైనంత మాత్రాన వాళ్ళు మాత్రం మనుష్యులు కారా - ? వాళ్ళలో ప్రవహించేది రక్తం కాదా - ? మానవులంతా ఒకటి కాదా - ? రోజిలిన్ ఎంత స్వీట్ గర్లో నువ్వొకసారి మాట్లాడితే తెలుస్తుంది" ఉక్రోషంతో అన్నాడు రాజేష్.

"యూ - రా స్కేల్ - ! మళ్ళీ అదే మాటా - ?"

"ఏం - సుధ నిగ్రో కుర్రాడితో వెళ్ళిపోతే లేని తప్పు నేను అమెరికన్ అమ్మాయిని చేసుకుంటానంటే వచ్చిందా - ? ఇంత చదువు చదివి, విదేశాలు వచ్చి ఏం లాభం డాడీ. మానవులంతా ఒక్కటే అన్న ఇంగిత జ్ఞానం మీలో లేకపోయాక? నా రోజిలిన్ కళ్ళలో నాకు డివైన్ లవ్ కనిపిస్తుంది. మిమ్మల్నందర్నీ అయినా ఒదులుకుందుకు సిద్ధపడతాను కాని రోజిలిన్ లేనిది బ్రతకలేను. చిన్న పిల్ల అయినా సుధ నాకు దారి చూపించింది. మానవత్వం కరువైన ఈ ఇంట్లో మరొక్క క్షణం కూడా ఉండను" అంటూ తన గదిలోకి వెళ్ళి పెట్టె సర్దుకుంటున్న రాజేష్‌ని తల్లి, మామ్మ బ్రతిమాలసాగారు. దశరథ రామయ్య కూడా వెళ్ళి మనవడికి సర్ది చెప్పడానికెంతో ప్రయత్నించారు. కాని లాభం లేకపోయింది.

రాజేష్ ఎవరి మాటా వినలేదు.

"చిన్నప్పటి నుంచి నేను ఒక అమెరికన్ బోయ్‌లా పెరిగానే కాని ఇండియన్ బోయ్‌లా పెరగలేదు. చిన్నప్పటి నుంచీ సెల్ఫ్ రెస్పెక్ట్‌తో పెరిగిన నన్ను ఈ వేళ డాడీ చెంప దెబ్బ కొట్టి అవమానించారు. నాకు అవమానం జరిగిన ఈ ఇంట్లో మరొక్క క్షణం కూడా ఉండలేను. ఫర్ గివ్ మీ - మమ్మీ - ! ఫర్‌గివ్ మీ గ్రాండ్ - పా - ! ఫర్ గివ్ గ్రాండ్ - మా!" అంటూ పెట్టె పట్టుకుని చరచరా ఇంట్లోంచి బయటికి వెళ్ళిపోయాడు రాజేష్.

తల కొట్టుకుంటూ ఏడవసాగింది సుశీల.

కాళ్ళల్లోని సత్తువంతా ఎవరో లాగేసినట్లు కూలబడిపోయి గుండె చేత్తో పట్టుకుని మూలగసాగాడు దశరథ రామయ్య.

భర్త పరిస్థితి చూసి బేజారెత్తిన సుందరమ్మ

---

## 28-5-86 నుండి 3-6-86 వరకు

### మేషం

ఈ వారాంతం మీకు సుఖప్రదంగా ఉంటుంది. రానున్న రెండు వారాలు మిమ్ములను కలవరపరిచే పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇందులో మీకు మీ ఆత్మీయులతో భిన్నాభిప్రాయాలు సంభవిస్తాయి.

### వృషభం

ఏదైనా మార్పుకు అనుకూలంగాదు. ఇతరులతో సంప్రదించి నిర్వహించవలసిన కార్యాలు వార మధ్య కాలంలో చేపట్టండి. కొంత వరకైనా అనుకూలంగా కొనసాగుతాయి. శనివారం దినం వ్యాయామ క్రీడాకారులకు శుభప్రదం. సులువుగా జయం పొందుతారు.

### మిథునం

ఉద్రేకత ఎక్కువై మంచి చెడులు ఆలోచించే శక్తి తగ్గుతుంది. కార్యక్రమాలన్నీ కొన్ని మీకు అనుకూలంగా పరిణమించవు. మీరు అభిమానించే వారి విషయంలో నిదానం చూపండి.

### కర్కాటకం

బంధువులతో సహకరించి వారికి అండగా నిలబడి కార్యక్రమాలు నిర్వహిస్తారు. మీ ఆదరాభిమానాలు పొందగలిగిన బంధువులు మీకు కృతజ్ఞులుగా ఉంటారు. ఇతరులకు సాయపడతారు.

### మేషం

మీకు ప్రతికూలత కలిగించే విషయాలు ధన సంబంధాలైనా, వేరొకటైనా మీరు అంగీకరించడం జరుగుతుంది. ఇవి తాత్కాలిక ధన నష్టానికి దోహదమైనా భావి కాలంలో అత్యంత లాభదాయకంగా పరిణమించనున్నవి. మీరు వర్తమానంలో అసంతృప్తి పొందక తప్పదు.

### కన్య

వినోదాన్ని ప్రసాదించే క్రీడలలో మీరు ఈ వారం ఆనందించనున్నారు. చాలా కాలం నుంచి మీరు విశ్వసించిన మిత్రుని వలన అతి రహస్యమైన వ్యవహారం సరిచేసుకోగలుగుతారు.

### తుల

బంధువులు సుహృద్భావంతో చేసే కొన్ని కార్యాలు మీకు అసంతృప్తి కలిగిస్తాయి. వారిని అనుమానించి అవమానపరిచే ఆలోచనకు దూరంగా ఉండండి. వారి హృదయం ఎరిగి వర్తించాలి. మీ క్షేమం కోరేవారని గ్రహించండి.

### వృశ్చికం

పోటీ వ్యవహారాలు - వృత్తిలోగాని, విద్యలోగాని, రాజకీయాలలో గాని ఈ వారం మీకు జయప్రదంగా పరిణమించనున్నది. శక్తికి మించిన వ్యయం చేయకుండా జాగ్రత్త వహించండి.

### ధనుస్సు

ఈ వారం మొదలు మీకు అత్యంత శుభకాలం. ఈ కాలంలో మీ వృత్తిలో మీరు సాధించవలసిన స్థితి సాధించగలుగుతారు గనుక సంకోచించకుండా వ్యవహరించండి. బుధవారం నుంచి శనివారంలోగా మీరు ఆర్థికంగా లాభం పొంది తృప్తి చెందనున్నారు.

### మకరం

ఆదివారం విలాస యాత్రలకు అనుకూలప్రదం. మంగళ, బుధ వారాలలో వ్రాత సంబంధ కార్యక్రమాలు నిర్విఘ్నంగా జయప్రదంగా నిర్వహిస్తారు. మీకు ఆనందం కలిగించే సంఘటనలు జరుగుతాయి.


### కుంభం

శక్తికి మించిన ఉత్సాహం, ఉద్రేకం కలిగి వ్యవహరించవద్దు. ఇందుకు వయస్సు ప్రధానం. వృద్ధులైన వారు ఆసక్తితో శక్తికి మించిన శ్రమ గావించి ఇబ్బందులు పొందనున్నారు.

### మీనం

అన్ని విషయాలను జాగ్రత్తగా విచారించండి. వాటిని గ్రహిస్తే ముందు కాలంలో మీరు చేయబోయే కార్యక్రమంలో మార్పు చేయవలసి ఉంటుంది. మీ దృక్పథం విశాలంగా ఉండాలి. మీ కార్యాల ఫలాలు అనుభవంలో సరిచూసి నిర్ణయించండి.

-దివాకరుని వెంకట సుబ్బారావు



తల మొత్తుకుంటూ విలపించసాగింది.

"నాన్న గారిని వెంటనే హా °స్పటల్‌కి తీసుకు వెళ్ళాలి" అంటూ తండ్రి దగ్గరికి వచ్చాడు శ్రీనివా సరావు.

బాధతో మెలికలు తిరుగుతున్న దశరథరామ య్యని భార్యా భర్త లిద్దరూ చెరో వైపూ పట్టుకుని ఎలాగో అతికష్టంమీద నడిపించుకు వెళ్ళి కార్లో పడుకోబెట్టారు. ముందు °సట్లో శ్రీనివాసరావు భార్య కూర్చున్నారు. హా °స్పటల్ వైపు కారుని హై °స్పడులో పోనిచ్చాడు శ్రీనివాసరావు. వెనుక °సట్లో భర్త కాళ్ళ దగ్గర కూర్చున్న సుంరమ్మ మాటి మాటికీ మంగళసూత్రాలు కళ్ళకద్దుకుంటూ ఏడు స్తోంది. భర్త బతికితే ఏడుకొండలవాడికి నిలువుదో పిడీ ఇస్తానని మొక్కుకుంది. మామగారి బాధ... అత్తగారి దుఃఖం చూ °స సుశీలకి కూడా కళ్ళు చెమరుస్తున్నాయి.

హా °స్పటల్ ముందు ఆగింది కారు. శ్రీనివాస రావు వేగంగా వెళ్ళి పెద్ద డాక్టర్ని కలుసుకుని విషయం చెప్పాడు. చకచకా ఏర్పాట్లు జరిగాయి. దశరథరామయ్యని స్ట్రెచర్‌మీద పడుకోబెట్టి లోప లికి మోసుకుపోయారు.

ఇ. °స. జి. తీ °స టెస్టులు చెయ్యగా తేలింది అతనికి వచ్చినది హార్ట్ ఎటాక్ అని.

కండిషన్ చాలా °సరియ °స్‌గా ఉందని...వీ లైనంత త్వరగా ఓపెన్ హార్ట్ సర్జరీ చెయ్యకపోతే ప్రాణానికేముప్పు అనీ చెప్పారు డాక్టర్లు.

సుందరమ్మ భోరున ఏడుస్తూ కూర్చుంది... "ేరక్కపోయి వచ్చాము. ఈ దేశంకాని దేశంలో ఆయన ఏమైనా అయితే ఏం దారిరా భగవంతుడా అంటూ.

శ్రీనివాసరావు తల్లిని ఓదార్చాడు.

"అమ్మా ఒక రకంగా మనం అదృష్టవంతులమ నే చెప్పాలి. ఎందుకంటే ఓపెన్ హార్ట్ సర్జను ఇక్కడ ఉన్నారు గనుకనే సాధ్యమౌతుంది. ఇదే ఇండియాలో అయినట్లయితే నాన్నగారు మనకి దక్కేవారు కాదమ్మా!"అంటూ.

దశరథరామయ్యని హా °స్పటల్‌లో ఎడ్మిట్ చేసుకున్నారు. ఓపెన్‌హార్ట్ సర్జరీ జరిగింది. డబ్బు నీళ్ళలా ఖర్చయింది. వేలకి వేలయ్యాయి. అయి తేనేం దశరథరామయ్య ప్రాణం రక్షించబడింది.

కొంతకాలం హా °స్పటల్‌లో ఉన్నాక అతణ్ణి డిస్చార్జ్ చేశారు.

ఆరు నెలలపాటు మధ్య చెకప్ చేయించు కుంటూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఆరు నెలలు భారంగా గడిచాయి.

"ఒరేయ్! శీనూ. ఇక్కడ ఉండలేనురా. మన దేశానికి వెళ్ళిపోతాను"అన్నాడు దశరథరామయ్య .ఓ రోజు.

వాళ్ళని ఉండమని మరి బలవంతపెట్టలేదు శ్రీనివాసరావు దంపతులు.

దశరథరామయ్య దంపతులు భారతదేశం తిరిగి వెళ్ళడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఆ రోజే వారి ప్రయాణం. సామాన్లు సర్దడం పూర్తయింది.

అంతకు ముందురోజు రాత్రల్లా నిద్రలేనట్లు. ఏడ్చినట్లు ఎర్రగా అయి ఉబ్బి ఉన్నాయి శ్రీనివా సరావు దంపతుల కళ్ళు.

"ఏంరా శ్రీనూ...! మేం వెళ్ళిపోతున్నామని బెంగ పెట్టుకున్నారా? ఎందుకర్రా ఈ దేశం కాని దేశ్రంలో? సంపాదించుకున్నది చాలుకాని మన దేశం వచ్చేయండిరా! జన్మభూమిని మించినది ఈ ప్రపంచంలో లేదురా. పొలంమీద వచ్చే గింజ లు తిండికి సరిపోతాయి. ఉండడానికి ఇల్లు ఉంది. ప్రశాంతంగా బతకవచ్చు" అంది సుందర మ్మ గద్గద కంఠంతో.

శ్రీనివాసరావు నిట్టూర్చాడు.

"అమ్మా...! నువ్వు పెట్టే తరవాణి అన్నంలో ఆవకాయ సంజాకు తింటూ ఏ చీకూ చింతా లేకుండా ఉండే ఆ చిన్ననాటి రోజులు మళ్ళీ వస్తే ఎంత బాగుండును అనిపిస్తుందమ్మా. కాని రావు. గతం ఎప్పుడూ గతమే. అదొక అందమైన కలలా మిగిలిపోతుంది. భవిష్యత్తు అంతా భయంగానూ...అంధకారంగానూ కనిపిస్తోంది. మెటీరియల్‌గా ఏదో బాగుపడి పోవాలనే తాపత్ర యంతో ఇక్కడికి వచ్చి రెండు చేతులా డబ్బు సంపాదించాను. కాని, మనశ్శాంతి మాత్రం దూర మైపోయింది. ఎక్కడైతే ధనం పుష్కలంగా ఉంటుందో అక్కడ భగవంతుడు ఉండలేడనే సూక్తి ఎంత సత్యం నాన్నగారూ!"

"ఒరేయ్ నేను అడిగిందానికి సమాధానం చెప్ప కుండా తప్పించుకుంటున్నావ్...!"అంది సుందర మ్మ.

"అలాగేనమ్మా. కొంతకాలం పోయాక వస్తాం" అన్నాడు శ్రీనివాసరావు.

"ఒరేయ్ శీనూ...ఒక మాట చెప్తాను శ్రద్ధగా విను. మా తరం ఎలాగూ అయిపోయింది. మీ తరం వాళ్ళయినా మారే కాలంతోపాటు మారక తప్పదు రా. మనస్సుని సమాధానపరుచుకుని సుధనీ, రాజే ష్నీ దగ్గరికి తీసుకోరా. నువ్వు పెద్దవాడివయ్యాక నీకు చెప్పవల °సన వాడిని కాను. పంతాలకూ, పట్టింపులకూ పోయి ఉన్న ఇద్దరి పిల్లల్నీ దూరం చేసుకోకు"అంటూ కొడుక్కి హితబోధ చేశాడు దశరథరామయ్య ప్లేనులోకి వెళ్ళే ముందు.

శ్రీనివాసరావు మొహం కళావిహీనమైంది. తండ్రి మాటలకు గాఢంగా నిట్టూర్చాడు.

"జాగ్రత్తగా వెళ్లిరండి నాన్నగారూ! చేరగానే లెటర్ రాయండి."అంటూ తండ్రిని గాఢంగా కౌగలించుకున్నాడు.

కొడుకు వీపుమీద అనునయంగా నిమిరాడు దశరథరామయ్య.

"ఏమిటోనే సుశీలా! ఎంతో ఉత్సాహంగా వచ్చా ము. చేదు అనుభవాలతో తిరిగి వెడుతున్నాము. పిల్లల్నీ, అల్లుడినీ, కోడల్నీ పిలిపించుకోండి. మనస్సుని సమాధానపరుచుకోండి. లేకపోతే చివరి కి మిగిలేదేమీ ఉండదు. మీరు సంపాదించుకున్న ఈ డబ్బు...ఈ జీవితం అన్నీ వ్యర్థమే అవుతాయి. బతుక్కి అర్థమే ఉండదు."అంటూ అనునయవా క్యాలు చెవుతున్న సుందరమ్మని కౌగిలించుకుని బావురుమంది సుశీల.

ప్లేను బయలుదేరే టైమైంది.

చివరిసారిగా వీడ్కోలు తీసుకుని ప్లేనువైపు నడచివెడుతున్న తల్లితండ్రులను చూస్తూ, "న న్ను క్షమించండి. కొత్త జీవితంతో రాజీ పడలేని సుధ నిద్రమాత్రలు మింగి జీవితాన్ని అంతం చేసుకొంది. మాటల్లో ఉన్నంత ధైర్యం మనస్సులో లేక, హార్ట్ ఆపరేషన్ అయి అసలే బలహీనంగా ఉన్న మీకూ, అమ్మకూ ఈ దుర్వార్త చెప్పి మరింత బాధకి గురి చెయ్యలేక ఈ చేదు నిజాన్ని నా గుండెల్లోనే సమాధి చేశాను. క్షమించండి.నాన్నగా రూ...నన్ను క్షమించండి." అంటూ కన్నీళ్ళతో గొణుక్కున్నాడు శ్రీనివాసరావు.

★